శ్రీసాయి సుదర్శనగీత

సృష్టి పటలం

# లయ పటలం



ఓం శ్రీ పరమాత్మనే నమః

సాయి శివ హరి ఓం

# శ్రీసాయి సుదర్శన గీత

(క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగం)

## త్రయోదశ అధ్యాయము — పాప విముక్తి — సద్గతియోగం

### (1) (10-11; డెబ్బైమూడవ రోజు)

| | |
|---|---|
| 1. | లక్షల నిచ్చిన నేమి,  నచ్చేది నాకు బిక్ష - చినిగిన అంగి,  చేతన చిక్కిన డొక్కు<br>ఇచ్చేది నీకు చిటికెడు బూది - శిష్యా! వచ్చెదవా నిత్యం నా అనునాయివై....! |
| 2. | జపములేల తపములేల - అప్పులతో యాత్రలేల ఒక్క పొద్దులేల<br>ముప్పొద్దుల మునగంగ లేవా - నా పాదాల పావన గంగలో....! |
| 3. | గుడి కట్టకు నాకు గురివుంచు చాలు - మడికట్టకు నాకు మమతలే చాలు<br>మతము లేదు నాకు.. మతములన్ని నావే - సర్వాంతర్యామినే స్మర్తృగామినే ....! |

### (2) (11-11; డెబ్బైనాలుగవ రోజు)

| | |
|---|---|
| 4. | నా సముఖమునన్ సుఖమున్నందునే - నీ దారి నుండి నా దారికిన్ తెప్పించిన ఆశయంబు<br>నెరవేరు అన్నన్న ఆ భావన నాకు కలగన్ జేతువే....! |
| 5. | చిర చిర లాడిన ఈ — చిననాటి బుద్ధి చినబోయెనా<br>నను గాంచి నీ కనుల ఆ కాంతులేమిటో - నన్నడిగి చూసినన్ చెప్పనా....! |
| 6. | నా పదముల పావన గంగన్ - గ్రోలుటకు నీకున్ సమయమున్నదా ?<br>నిత్య శంకితుడివి గాక నిజమున్ చెప్పుమా - నిశ్చలతన నను చూడగా మరిమరి ఒత్తువే ! |
| 7. | నా మనోనిశ్చయము మార్చబోవ - ఓ మానవా !...నీకున్ చేతవునే |

| | |
|---|---|
| | నా ఇచ్ఛయి లేక నిశ్చయముగ - నా దరికిని జేరం బోవు....! |
| 8. | మృగతృష్ణల నీరు ద్రావి ద్రావి - నీ నోరున్ జవచెడి మతిచెడి<br>మందమతియై ఉండనేటికిన్ - నా అనుమతిన్ లేక...లేవు.. రాలేవు....! |
| 9. | నా అనుగ్రహమందు — ఆద్యంతములు లేని నా పాదముల పొందు<br>కరిగించు పాపములు నా హారతులందు - కరమందింతు కటకట మాని విశ్రాంతి నొందు....! |
| 10. | పొద్దు పోలేదులే నీ జీవితం ఇంకా ఉన్నది - ముప్పొద్దులు మూడు పువ్వులు ఆరుకాయలై<br>వెలుగొందు ఏడేడు జన్మల బంధముండినన్ - గాదె నా నీడకు తెచ్చితి నీదు, నా దీవెన పొందు....! |
| 11. | అసహనం మాని సహనంబు నొందు - సౌఖ్యంబుల నొందు సాయి శుభములు పొందు<br>నీ విందు నా ముందు కనువిందు చేసితివోయి - చెప్పితి నే నీతులంచు ఆ అలుక..లేటికో....! |
| 12. | నీరజాక్షుని కను - నా పాదములందు చిటికెడు విశ్రాంతి పొందు - సహనము కంటె శాంతి ఉన్నదే ? |
| 13. | సారెసారెకు నేనేమి చెప్పబోను - చెప్పింది చెప్పి మరి విసిగించబోను<br>చేర్తునన్నాను నా పదముల చేర్చినాను - దివ్యపథమందు కోరుదారేదో జూపినాను....! |
| 14. | ద్రవ్య పదమునన్ పోయినన్ పోవుగాక - చెప్పన్ ఇంకేటికి నీతులు చెప్పబోను<br>సహనము పొందు నా పాదములందు - శాంతి సౌఖ్యాలనందు శిరిడి సంస్థానమందు....! |
| 15. | నన్ను దరియన్ రాలేకున్నానని రోదన లేటికి - రోదించిన ఆ పసికందువని లాలించితి కదయ్యా<br>పాలించన్ ఈ పావన పదములు చేర్చితిన్ - విశ్రాంతిగ నుండక ఆ పోకడలేటికి వాపోవుట ఏటికి ? |
| 16. | పోయెడు వాడు పోగాక పోయిన కాలము వచ్చినన్ - నే నాపగ నోర్తునా, నేర్తునా<br>నా ఆనతిన నీ వొచ్చితివి నా అనుమతి లేకన్ - ఎచటికో పోయెదవంచు ఆలోచన లేటికి ? |
| 17. | యోచన మాని ఒక్కింత - సుఖముగా నుండ నేర్తువో ఏ ఆశలకు పోయి<br>నిను రప్పించితినే గాని - నిను తిప్పలు పెట్టుటకటయ్యా తికమక లేటికి ? |
| 18. | పకపక నవ్వ మరచిపోయిన ఓ చిన్ని భక్తుడా — నా చిరుదరహాస చంద్రికలు నీ తాపమును తీర్చునేమో ..<br>యోచించి చూడుమా ఓర్పున గనుమా - సహనము కంటె మించిన సంపద వున్నదే....! |
| 19. | నీ పది జన్మల పాపంబు బాపి పరితాపము తీర్చ నేనుండ — పారిపోయెద వంచు నీవుండ నినుపట్టు కొందు<br>నీ ఖర్మము నిను వీడక లాగుచుండ నా నీడ నీకు సుఖంబు నిచ్చునే ? ఇచ్చినన్ ఆ మాట నీ వొప్పుకొందువే ? |
| 20. | ముప్పొద్దులన్ గడిపి భువి మునిగిన దంచు - పరుగిడిన ఓ చిన్ని శిష్యుడా నిన్ నే నాపగలేను....! |
| 21. | అసహనంబేటికి సహనము మించి - శాంతి సౌఖ్యంబున్నదా కాసిన కాయలన్ని పండ్లై నిలుచునా<br>పరిపక్వత చెందని మానవుల్ - కారు కాలేరు నిజమైన సాయి భక్తుల్....! |
| 22. | పండవలె నీదు పుణ్యముల్ - ఉండవలె నీకు ఇసుమంత బుద్ధి<br>సాయి చెంతన్ చేర్చకుండునే - మీరేర్చినన్ ఆనాడే ఇత్తుపో జీవనభృతి....! |
| 23. | చెప్పిన వినకుండేటి నా చెవిటి భక్తుడా - పట్టించుకుందులే మరీ దిగులొందకు |

| | |
|---|---|
| 24. | నా అతిథ్యమొంది - నీ అసహనముల్ అంతరించి సౌఖ్యమునన్ గడిపితివే<br>తింటివే ఉంటివే - నను కనులారా గంటివే....! |
| 25. | పసికందువు నీ ముందున్నది .. ముళ్లపొదలు ప్రయ్యున నిను చీల్చునేమో<br>పది క్షణములు విశ్రాంతి నొందెదవని - ఎంచి నే నేతెంచితిని గాని అన్యము గాదు...! |
| 26. | ఈ ద్వారకామాయి గుడి నిండిన భక్తులు - గుడి ముంగిట నిలిచిన జీవన్ముక్తులు<br>నన్ అన్వర్తించు వారెవరో ? కొందరే - పోయేడి వారు పోయెదరు పొద్దు మునకలై...! |
| 27. | వచ్చెడి వారే వచ్చెదరు - నా రాకకు ఈ పోకకు<br>సముఖుండవై ఉండిన సంతసింతుగాని - పోయెదనన్న నేనిక ఆపను నిన్ను...! |
| 28. | నీవు ముగించేటి - రాజకార్యాలెన్నో - నీ ముంగిట నిలిచి ఉన్న - నా మాటలు విందువా..? |
| 29. | నను వీడెదవని బాధతో చెప్పితిగాని - వీడ్కోలివ్వక పోదునే నీ ముంగిట నిలిచి నిను<br>గావ నాచేతగాదా సప్తసముద్రములు దాటిన - నీ నీడనై పట్టి లాగక పోవుదునా నా పదములకు. |
| 30. | పొందు పొందు ప్రియ శిష్యులారా పోయి రండు పోయినన్ పోయెదరు గాక నిల్చేటివారే నిల్చున్ నా చెంతన్<br>ఇంత అసహనంబేటికి మానుము - సహనంబు కంటె ధరణిన సౌఖ్యంబున్నదే...? |
| 31. | నిత్యము గాదే మీ బ్రతుకు - సత్యముగా పలికితి యీ పలుకు<br>నన్నరసి చూసినన్ చెప్పెద ఎన్నో నీతులు - ఇంత అసహనం నీకేటికి...? |
| 32. | రాకరాక వచ్చిన నీ రాక - నా ఆనందమును వీడలేక నీపోక నిను పోనీక<br>నీ పోకనై పలికితిగాని - నాకేమి లేదు నీపై కినుక...! |
| 33. | ఒకింత నొక్కి వక్కాణించి మరిమరి ఒత్తు మంచివాడవైన నీవు మరిఒత్తు మన్నించుము సాయి అని నీవనంగ -<br>నేకాదనకిత్తు ఎన్నో వరంబుల్ వేతనపడనేటికి నీ ప్రవర్తుల్ పరికించిన నాకిది వింతగాదులే...! |
| 34. | నాదు చిరుహాసాలలో - నీ చింతన్ బాపు మార్గముండగా - ఏటికి ఏడ్చెదవు నిన్నేమందు...! |
| 35. | ఎందెందు తిరిగినా ఏమార్గమేగినా - ఏ భక్తి చేసినా ఏ మంచి ఎంచినా<br>అందందే నేనుందు అదిగాదె నాపొందు - పోయిరా నీయందు ఉందిలే నాపొందు...! |
| 36. | కనుము సౌఖ్యము ముందు సహనము వొందు ఆపైన ననుకందు పదముందు పదముందు పద పద .....<br>మున్ముందు మున్ముందు ముందుకేపో.... నీ వెనుక నిల్చున్న ఆవరుస వారు నీవరస చూచి ముందుకొచ్చేరు...! |
| 37. | సెలవొందినావికా... వెళ్ళిరా తండ్రి వెడలిరా కన్నా - వెయ్యేళ్ల అయుష్షు విన నవ్వెదవుకాని<br>శతయేండ్లు చాలురా సంపూర్ణుడై ఉండ - నీ పొందు కనువిందు పదిమందిని చేయు<br>అది పంచు మంచి, అనిపించు మనసున్న మనిషి అని...! |

| | |
|---|---|
| 38. | సర్వజీవుల యందు సమతత్వమున నేను - సమవర్తినై యుంటి సర్వజీవులలో<br>నాయందు సర్వజీవులను కనుము — సమస్త సృష్టి నీకు తోచు సర్వం బ్రహ్మస్వరూపంబై...! |
| 39. | ఆనందో బ్రహ్మ సర్వం బ్రహ్మమయం - జగమే బ్రహ్మాలయం మనసే ఓ ఆలయం<br>అవనిన మాయను అతిక్రమించుటకు - ఇది మొదటి మెట్టు...! |
| 40. | కట్టుకథ కాదిది చెప్పెడు వేదవేదాల సారం - నీయందు సర్వస్వమున్ సృష్టించెడి బ్రహ్మను పొందు<br>బ్రహ్మైక్యం అందు అందున్ ఇందున్ - ఎందున్ బ్రహ్మాండం బ్రహ్మమాయమై నిండున్...! |
| 41. | కాదందువా నే చెప్పన్ మరి కవిత్వమున్ - కాదయ్యా ఇది నవసుందర కవిత్వ మృదుమధుర<br>పదావళులన్ గూర్చి ఏర్చి నిను మెప్పించన్ - వేదోపనిషత్తుల పంచతత్వాల నవ ప్రచండసారం ఇది...! |
| 42. | గత జన్మాల కర్మాల అసంభవం - నే చెప్పిన సుద్దుల్ నీకు విపరీత బుద్ధుల్ అనిపించినన్..నే చెప్పెడివి<br>కట్టుకథలు కావు గత జన్మాల బంధాలు నీ పుట్టుకకు కారణంబులై చేయించు పునః పునః కర్మలై...! |
| 43. | కాలము కర్మము తప్పింప నెవరితరమౌ..నిన్నున్ నీవు తెలియంగ లేవు, నన్నేపాటి తెలుసుకొనంగలవు..నీ<br>రీతుల్ విపరీతపు పోకడల్ పొద్దున్ పుచ్చంగ నీ ప్రొద్దువ్రాలునేగాని నావాక్కు విన ప్రయత్నించవే ఎప్పుడైనన్..? |
| 44. | నేనేడో దాగినాననుచు దర్శింపన్ తహతహలాడి - తపింపనేల నీ దాహమున్ దీర్ప నీ దరి నేనుంటి<br>మదితట్టి చూసుకో పుట్టిన నాటి నుండి నను కాంచగలవేమోనని ..<br>కనిపెట్టగ నీ మది వాకిట తచ్చాడితి నను కాంచలేకున్నావే...! |
| 45. | ఉత్తరకుమార.. నీ ప్రజ్ఞలు ఏటికి చెప్పను - కనుముంగిట నిలచిన కనలేని నన్ను..అణువు అణువున్ ఆకాశంబున్<br>- మడిన్ మంత్రంబున్ యాత్రలన్ శిలలన్ కొండలన్ బండలన్ - వెదకుచు నను గన వ్యర్థ ప్రయాసలేటికో ...<br>ఏనాటికిన్ మారని మీ బుద్ధులేటికి...? |
| 46. | కట్టెలన్ కాల్చినన్ నుసివచ్చు - నీ బుద్ధులన్ మసిచేసినన్ రాలదే నుసి<br>వ్యర్థ ప్రసంగములు మాని - సాయినారాయణున్ గాంచుము...! |
| 47. | మార్చకు గురువున్ - ఏమార్చు బ్రతుకున్ మార్చకు భగవంతుని - క్షణమొక రీతి భంగపడుదువు సుమీ...! |
| 48. | క్షణికావేశమునన్ నాదేముడు గొప్ప ఏదేవుడు తప్పనుచు.. నీ తప్పుల తడకల వక్రపు నడకల బాటేల?<br>సూటిగా పోవన్ యతులన్ మతులన్ ఇలవేల్పులన్ మంచిన కులమత మెంచక<br>బలమెంచక ఏకరూపుడనై వున్న ఆ భగవంతుడొక్కడే అను...! |
| 49. | నీ మదిన్ తట్టి పిలిచినన్ - మీ మాయపు పొరలు వీడి కాంచలేరని..మీ మనుషుల మధ్య ప్రతికాలమునకు<br>అవతారమునెత్తితి నరుడని నన్ను అరసినా... మంచి మాటలు ఆచరించుదురన్న ఆశతో...! |
| 50. | ఆ ఆశతో ఎత్తిన అవతారములు - నన్ దేవుడిగా జేసి బొమ్మన్ పెట్టి భజనల్ సల్పితిరేగాని<br>నేటికి నొక్కడైనా ఆచరించిన నాడే - అన్నన్న నా జీవితమే ధన్యము కాదా? |

| | |
|---|---|
| | సీతావల్లభుండనై ప్రజారంజక పాలకుండనై, పాపభంజనుండనై, శ్రీరామచంద్రుడనై వెల్గిన..<br>నా వెలుగు కిరణములన్ మిమ్ములన్ ప్రదీప్తింప చేయనెంచి నే నెత్తిన అవతారమున్<br>ఆవలికి నెట్టి బొమ్మన్ పెట్టి పూజింప నే సహింతునే...! |
| 52. | గొల్ల పిల్లలన్ కలసి చద్దులు తిన్న నా బాల్య క్రీడలన్..రంజింప చేసిన శ్రీ కృష్ణుండనే గాదే మీతో ఆడి, పాడి<br>మీతో కలసి మిము నాతో కలిపి మనమంతా తరింతుమన్నా..అన్న ! మనమన్న మాట నీకేనాడైనా ఉన్నదే -<br>బొమ్మన్ చేసి హారతులివ్వ నే నామోదింతునే...! |
| 53. | నే నెత్తిన దశావతారముల్ - మీ దరికి జేర నాదగ్గరి దారి<br>తెల్ప సమకట్టితినే కాని - మీ సముడిగా నన్నుండ నిత్తురే...? |
| 54. | నను దేముడిగా చేసి నివేదనల్ చూపి - మీరారగించెడి ఆరగింపుల్గాని<br>అహో ఇదే ఆదర్శమంచు - నరులలోని నారాయణుడ నా నోటిని నొక్కు కొందునా...! |
| 55. | దేముండైనన్ రాముండైనన్ - పరంధాముండైనన్ కాలగతి నే నడచి<br>కాలధర్మమునకున్ కట్టుబడి - కథలు నడిపితిని గాదే...! |
| 56. | మీరెంతటివారో - కాలము నెదిరించ సమకట్టిన మీ జీవితాల కని<br>అపురా విపరీత బుద్ధులంచు వాపోతి, బద్దులు కండి కాలానికి అంచు...! |
| 57. | కడలైనన్ చెలియన్ కట్ట దాటంగ చూచునే - దాట దలిచినన్ ఆ కట్ట దానికడ్డమా<br>కాలానికి ధర్మానికి తలవంచి బ్రతికె కాని - కడలి నుంచి నేర్చుకో ఈ ధర్మము...! |
| 58. | కొండైనన్ ఎగిరి కోరిన చోటికి పోగలదే - ఒదిగి వున్నది కాలధర్మానికి ఒదిగి<br>దామోదరుడైన ధరణిన అవతారంబెత్త - ధర్మంబు తప్పక కర్మంబు నడిపె...! |
| 59. | తనయా! ముక్కంటికైనన్ - మూడో కన్ను తెరవంగ వచ్చును<br>తెరవంగ చూడడు తేపతేపకు - అది కాలధర్మానికి కట్టుబడియే...! |
| 60. | నరుడవై పుట్టిన నేరానికది ఏమో - ప్రకృతిని వంచించి జంతువుల చంపించి<br>మనుషుల మరిగించి నింగిని వంచించి - నీ విజ్ఞానమదియే వింత పోకడల పోయేది...! |
| 61. | ముందున్న ననుగానక మున్ముందు మునుముందు..ఏమున్నదంచు మునిగిపోయే బుద్ధి ఏనాటికో కాదు<br>ఈనాటికి ఈక్షణమే నీపాప తీక్షణతవల్ల - దగ్గరవుతున్నది దగ్ధమవుదువేమో — దారేది నీకు...? |
| 62. | కాలమా ఆపేది లేదు - అది ఆగబోదు ధర్మమా ఆపుతున్నావు అది ఈనాడు అవలంబించిన గాని - కబళింతు<br>నెపుడో పండుతున్నది నీ పాపఫలమే అన్న...! |
| 63. | శిష్టులను రక్షించ దుష్టులను శిక్షించ - సరికొత్త రూపొకటి మరినెత్త బోతున్న..కాంచలేదనుకొని కప్పింత లేటికి<br>- కాలమా ఆసన్నమౌ నీకు కన్పించకున్న నీ కర్మలను కాంచగల విశ్వనాథుండనై - కోటాను కోట్ల నేత్రాల<br>మిము అవలోకించుచున్న తరచి చూడుడు నేనెక్కడున్నానో..? |

| | |
|---|---|
| 64. | మీ జన్మాంతర భాగ్యమునన్ - జన్మింతురు మీ జననీ జనకులకున్<br>జన్మాంతర పుణ్య సంచయమున్నన్ - పుడమిన్ మీ జన్మన్ ఇచ్చు దాతలౌదురు...! |
| 65. | జన్మించిన మీ జన్మలకున్ - మీ మీ పూర్వ కర్మలను బట్టి కృత్యముల్ అకృత్యముల్<br>జీవున్ అంటి వచ్చు, బురదన్ పుట్టిన - పంకజమైనన్ శోభించున్ పరమాత్ముని పదములంటినన్...! |
| 66. | పుణ్య పురుషుల సంజాతకుడవైనన్ - పుణ్యము చేతువేని పురుషోత్తమున్ చేరుదవంచున్<br>నమ్మికన్ చెప్పంగలేము - నీ నరజన్మ జాతకమేటిదో...? |
| 67. | సారమౌ భూమి సేద్యము చేసి చక్కటి విత్తులన్ చల్లినన్ - తాలు తప్పుడు ధాన్యమేల పండును<br>ఈనేలన్.. ఈ లీలన్ ఏల జరిగెనో - ఆ పరమాత్మునికే ఎరుక అన్యుల్ చెప్పనేర్తురా..? |
| 68. | జన్మలకు నూరు జన్మలకున్ - మహోత్కృష్ట మైనది మానవజన్మే<br>పూర్వ కర్మలన్ తొలగించుకొనన్ - జీవుడు కాయము నాశ్రయించునే...! |
| 69. | పుడమిన్ పడగన్ - పూర్వపు ఆలోచనల్ మరచి పుణ్యము నరయక భవమాయలన్ బడి - పాపపు కర్మముల<br>పడిపోవుదురు అజ్ఞానులై...! |
| 70. | మాతృ గర్భమున్ మహా జ్ఞానియై - విరజిల్లెడి ప్రాణి జనించి జగతిపై పడ<br>కెవ్వున రోదించున్ తన జ్ఞానమున్ - తల్లి గర్భమున విడచి ధరణిన పడినందుకే...! |
| 71. | ముదమున మాత తన క్షీరంబుకై రోదించె - పసివాడంచు రొమ్ములకున్ హత్తు కొంచు మాయపు తెరల వీడగ<br>లేకన్ మరుగున పడిన జ్ఞానమునకై రోదించే పసికందంచు కాంచదు ఏ తల్లిన్...! |
| 72. | మాయన్ బడి మాతృ స్తన్యమున్ మరిగి ఆత్మ తత్వమున్ విస్మరించగ..విస్తరించు మాతా, పిత, సోదర<br>బాంధవ్యముల్ బందీఖానలు కాగా..తన ఆత్మ తత్వము నిజతత్వము మరచి అవుదురు దూరంబు<br>సత్, చిత్, ఆనందవాహినులకు అజ్ఞాన ఊబినన్ కూరుకు పోవుదురు...! |
| 73. | చతుర్విధ పురుషార్ధములన్ ఉత్తమమైన మోక్షగుణంబులన్ ఉపేక్షన్ చేసి..దేహాశ్రిత పునర్జన్మల దాయకంబైన<br>ధర్మార్థ కామముల్ స్థిరమని నమ్మి దేహమే తానంచు మోహమే తత్వంబంచు భ్రమలన్ దైహిక వాంఛోప<br>శమనార్ధము కామం, తత్ కామోప శమనార్ధం ఆలు బిడ్డల ఆశ్రయించ సంసారమున్ అర్థర్థాన పరుడై<br>వ్యర్థంబుగా జీవితాలన్ వెళ్ళన్ దీతురే...! |
| | |
| 74. | ఏనాటికో, ఏ ఏటికో, నూటికి.. కోటికి ఒక్కరు మాత్రమే పూర్వకర్మ పరిపాకంబునన్ ధనలుబ్ధులు గాకున్నన్<br>ధర్మార్ధచరణ తత్పరులుగా భాసించినన్ తత్ ధర్మాచరణ నిమిత్త మాత్రం కర్మకాండల మునిగిన<br>ఆ పురుషోత్తముడు రక్షించ సమకట్టడా..? |
| 75. | అజ్ఞానాంధకారతన్ కర్తృత్వ అహంకారమునన్ - పునః పుణ్య సముపార్జన తత్పరులౌచు మరో ఉత్తమ జన్మకైనా<br>జననార్హులు కాగలరేమో..కానిండు ఈ భవ బంధాలను తెంచు ముక్తులు కాలేరు...! |

| | |
|---|---|
| | పునః ప్రకాశ జ్యోతిన్ గన - నను నిత్యము సాధన చేయుడీ....! |
| 77. | సృష్టి, స్థితి, సంహార, తిరోధాన, అనుగ్రహంబుల - ఆ పరమేశుని పంచ కృత్యముల్<br>సృష్టి, స్థితి, లయలన్ ఆ పరాత్పరుడు - తనను తాను విభజించుకొని త్రిమూర్తులై....! |
| 78. | లయాంతరంబున జరుపంబడు తిరోధానానుగ్రహంబులకై..ఏకాత్ముడై, ఏకమూర్తియై విరాజిల్లు ఆ విశ్వమూర్తి తానై పరాత్పరుడు ఆ పరమునకు తప్ప పరులకు - అనుగ్రహ మివ్వనేరడు సుమ్మీ....! |
| 79. | ఆ పరమేశు సృష్టిన్ మాయా బాధితమౌ - జీవ జలంబుల్ అజ్ఞాన భూయిష్టంబులై<br>అధోగతిన్ పడనీక తొలుతన్ - ధర్మమున్ వేదముగ చేసి వెల్లులన్ పంచెన్....! |
| 80. | ఆ వేదంబైన ఏ మేధానిధి - అధ్యయనం చేసి సయోధ్యుల్ కాలేకున్నన్<br>వారి నిమిత్తంబున్ తత్సార ఉపనిషత్తుల్ - భగవంతుడు కరుణామూర్తియై రచింపజేసెన్....! |
| 81. | ఈ అవగాహనంబు మోక్షార్థంబ ఆత్మజ్ఞానానుభవంబు అందగలేని..నీరసపరులకున్..<br>ప్రత్యక్ష నిమిత్తము దృశ్యమానమున్ తమ దివ్య చరణాలన్ ఆశ్రితులన్ చేయ - బ్రహ్మ విద్యా నిష్ణలన్ తీర్చి దిద్దుటకున్ త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఏకాత్ముడై నిలిచి సిద్ధిప్రదాతయై ఆశ్రిత జనరక్షకుడై సద్గురువై ఆ దత్తాత్రేయునిగ అవతరించి తత్వబోధన చేసెన్....! |
| 82. | సాయినాథున్ సచ్చిదానందమూర్తిన్ - సచ్చరిత్రల పాలసముద్రములై అపారపారమై గంభీరమై<br>మధుర రసతరంగిణి తరంగంబులై మీ జీవనములకున్ పరితాపము తీర్చ పరమ పదము నందగ నేర్తురే....! |
| 83. | గీతామృత సారముల్.. మీ జీవన శీత తాపాలను ఈ సాయిసాగర క్షీరాంబుధిన ఏ రవ్వంత సంచరించిన<br>ఆవేదనలకున్ దూరమౌదురు కదే స్నాతులు కండి - తమ అలసటలనుండి సేదతీరి పొండి....! |
| 84. | ఎవరు ఈ పాలకడలిన్ స్నాతులవుదురో - జడత్వమున్ వీడి సత్య చైతన్యులై..అమృత కలశాంబుధి శోధనల్ చేతురో - సద్గురువు కృపన్ భక్తి జ్ఞానమున్ పొంది మణిమాణిక్యముల్ అవుదురు మరు జన్మలేకుండగన్...! |
| 85. | ఈ సాయిరామ నామ పీయూషాబ్ధి పానముల్ చేయ..సాయిరాముని లీలన్ దివ్య ప్రబోధనల్ కృష్ణగీతికలా<br>సుందర తర తరంగ శ్రేణి శిఖరాలలో - తడిసి భక్తి పారవశ్యులు అవుదురు కదా....! |
| 86. | ఈ సచ్చరితమున్ గీతానామామృత పానముల్ - సతతము సేయగన్ దుచ్చరితలు తొలగంగబోవునే<br>పొర్లి, పొర్లి పొరలి ఏడ్చినన్ వచ్చునా ఈ అదృష్టమున్ పానము చేయుడీ నాభక్తుల్ పునీతులు కండి రండి...! |
| 87. | బ్రహ్మైక్యజ్ఞాన అష్టాంగ యోగ ప్రావీణ్యులై - సంతృప్తుల్ గాగ భయంబుల్, బాధల్, కష్ట నష్టముల్,<br>దుఃఖ దురితంబులు, ఆశ కోశంబులు, అజ్ఞాన పాశంబులన్<br>వీడి అనంతాంబోధిన ఆనంద మూర్తులై తేట తెలుగు గీతికల తేలియాడరే...! |
| 88. | ముద్దర సుద్దిగ మున్ముందుగ - ముద్దు ముద్దుగ మీ ముందుంచితి<br>అనంతమైన విజ్ఞాన వీచికలు - ఏ కోటికి నూటికి గ్రోలి తరించ నేర్తురో...! |
| 89. | కరి మింగిన వెలగపండు రీతిన్ - ఏ విజ్ఞానపు పండిచ్చిన ఆ కరిణిన్ మింగేదరేమో కర్ములై బ్రహ్మోపదేశంబు |

| | |
|---|---|
| 90. | దిక్కున్ లేని వారంచు ఈ దిక్కున్ చెప్పితి - అక్కుంపక్షివని ఆనాడే తెలిసివుండినన్ చెప్పన్<br>హరియించు కొందువు హరియంచు నా పంచకు ఒత్తువో, -<br>పంచితి మీరు పరులని ఎంచక పంచతత్వ జ్ఞానముల్...! |

(౮) (14-11; డెబ్బైఏడవ రోజు)

| | |
|---|---|
| 91. | యుగ యుగంబులనుండి జగజ్జగములు వెలిగించు జగజ్జ్యోతుల్..ఆ జగన్నాథుడు అజ్ఞానమున మగ్గుతున్న నరులన్ జ్ఞానులన్ చేయుటకై సత్పురుషుల్ ఇహ, పర సౌఖ్యముల్ వీడి సకల జన సుఖినోభవంతు అన అవతరింతురే యుగములకు...! |
| 92. | మీ దారుల్ అతిక్లిష్ట తరముల్ - సంకట సంకీర్ణదారు కోరలు జాచు కంటకంబులై<br>మాయామోహములై కాళ్ళన్ గుచ్చ చీకటి తెరలు కమ్మగ - ఆ ముకుందుని ఏల చేరరో ? |
| 93. | ఏకాంతమందున - ఏకాంతరవములను కనక<br>ఒక్క క్షణము ఏకాంత మొచ్చెనేని - శ్రీకాంతుని కను జ్ఞాన నేత్ర మిప్పారంగన్...! |
| 94. | ఏకాంతరవములు పట్టగనేటికి - పట్టుబట్టి నీ క్రమ్మిన మాయలు మట్టుపెట్టంగ<br>నీ హృదయాంతర మందున శ్రీరంగని దర్శించు - నీ మదియే పాండురంగ క్షేత్రముగాగ...! |
| 95. | నీ క్షేమం కోరి నీకై - నీ హృదయాంతర క్షేత్రంబునే క్షీరసాగర శయనమంచు - శయనించెద ఆ శేషశాయినై..! |
| 96. | నీ హృదయ క్షేత్రము దున్ని - మాయను మట్టుబెట్టి నారాయణ బీజము చల్లగ<br>సంసిద్ధతన్ చేసిన నాడే - నీ క్షేత్రము సుక్షేత్రమై వెలయగన్...! |
| 97. | సద్గుణ సుబీజములు - ఇంటింటికి పంచన్ ఎంచన్ పదిమంది మంచిన్<br>సుక్షేత్ర సుఫల ధాతవు - ఔదువు గాదే...! |
| 98. | తెలియంగలవా నీ మానవ దేహమందే - మున్నూరు అరువది క్షేత్రములు కలవని ..ప్రతినాడికి అణిమాది సిద్దులన్ పండించగల సుక్షేత్రముల్ సుజ్ఞానమున్ కనుగొన బహు సుందర రూపతరములై —<br>నందనందన అనురాగ భవతరణ తరంగములు - దాటింపన్ ఆ దామోదరున్ జేర్చుదారులా...! |
| 99. | నీ ఆత్మకున్ అంటంగ లేవు నీ కర్మఫలముల్ - నీ కాయము కష్టపడునే కాని నీ మానవ<br>దేహ క్షేత్రమునకున్ క్షేత్రజ్ఞుడై ఆత్మ వెలయుంగాదే...! |
| 100. | సుందర నవతరంగ సంగీత ఝురి - ఆ మధురాపతిన్ తలవ మృదుతరంగ తరంగ పిలుపులై<br>నా పిల్లన్ గ్రోవి నీ హృది రవళింప చేయ - నందార్చితుడు ఆనందమూర్తియై....! |
| 101. | నీ ఆత్మన్ పరమాత్మన్ సంధించు - పరబ్రహ్మ యోగమే ఇది వింటే<br>పరతత్వ విధుల్ పరిపరి పలురకముల్ - చెప్పగ పదిదారుల్ పడగనేల....! |
| 102. | నీ మనసున వేసిన పంచ వేదముల తత్వము - నిలుచుట కంటె నవదారులున్ దొంగలై<br>పరుగిడి పోవు క్షణముల్ అధికమా - అనుక్షణముల్ వచ్చు పరిపరి విధుల్ కంటె...! |

| | |
|---|---|
| 103. | ఒక్కొక్క క్షేత్రమందు ఆ దేవుడు - ఆ క్షేత్ర పగిది వరముల నిచ్చున్..నీ హృదయారవింద సుక్షేత్రమందున్ -<br>గోవిందపదారవిందముల చెంతన్ పునీతులై చేరగ కోరెదవేని నీ హృదయ క్షేత్రము సుక్షేత్రంబై —<br>నీ ఆత్మ శ్రీకృష్ణ పరమాత్మన్ ప్రత్యక్షము చేయును...! |
| 104. | నీ ఫలాపేక్షలు ఏ రకమో ఆత్మ అనుసంధాన యోగముల్, అణిమాది సిద్ధుల్, యోగాభ్యాసముల్,<br>జపతపమ్ముల్, యజ్ఞయాగాది క్రతువుల్, సంకీర్తన భజనల్, ఏరీతి నీవు కోరెదవో<br>ఆ రీతినైన సత్ఫలితముల నిచ్చు ఆ క్షణమందే నీ ఆత్మ ఆ పరమాత్మయై...! |
| 105. | నీ జన్మ ఫలదాత ఆ పరమాత్మన్ - అనుసంధానించగ ప్రతిక్షణమున్ నీవా పరమాత్మయై<br>భువిన్ నిల్చుటేగాక పద నలుగురి - మూర్ఖుల మనసు రంజిల్లజేయ రజనీ కాంతుడవుదువు...! |
| 106. | కానిన్ కను జ్ఞాననేత్రమున ఆ శ్రీకాంతుని - కన్నన్ కోరికల్ వెర్రితలలైన యోగముల్ భోగముల్<br>అష్టసిద్ధుల్ ఏది కోరినన్ బ్రహ్మన్ చెందగలేవు - పరిపక్వత నందగ లేవు....! |
| 107. | నీ మాయపు తెరలు చీల్చి - పది జన్మలకొక్కపరియైనన్ తరింప తరుణం వచ్చెనని..ఆ పరమాత్మన్ తలచి<br>తరించితివేని నీవు తరించుటే గాక తర తరముల వారిన్ తరింప చేయగలవు...! |
| 108. | కనకన్ కను కను కనువిప్పును కను కను - నీ హృదయాంతర క్షేత్రమందున మాయా విషయవాంఛలన్ వేయు<br>విషవాసనల కలుపు మొక్కలన్ అంటగనీక మర్దించితివేని - నీ మానసమందు ఆ మాధవుడు సఫలత సుఫల<br>బీజములన్ నాటగ నాడే వొచ్చున్....! |
| 109. | క్షేత్రము లేటికి - ముక్కోటి దేవతలేటికి ముముక్షుండవై కాంచిన<br>నీ దేహము లోపల లేవా - పునీత కాశీ మణికర్ణికా ఘట్టముల్....! |
| 110. | పునీతుడ కాగలవన్న భావంబున - నాడినాడికిన్ నానా వేదములు పలుకు నాదబ్రహ్మవై..నీ నవ నాడుల్ నవ<br>నాదములై రక్తిన్ భక్తిన్ ఆత్మ జ్యోతిన్ వెలిగించు ఆ జీవాత్మ పరమాత్మయై పరిభ్రమించున్....! |
| 111. | నీకై కోరికలుడిగిన నాడే - ఆ కోరికల్ నీ కరచేతన్ వచ్చున్ అష్టసిద్ధులై ఫలసిద్ధి ప్రదాతవైనన్<br>పదిమందికి పంచిననాడే - అర్హుండవుదువు నాదగు బ్రహ్మ నాదాను సంధానుండవై....! |

*(6) (15-11; డెబ్బైఎనిమిదవ రోజు)*

| | |
|---|---|
| 112. | క్షేత్రములెన్ని తిరిగినన్ మానసము సుక్షేత్రమగునే — సురుచిర సుందర సుమనోహర మోహన మూర్తిన్<br>ముదమున మానసమందు నిల్పన్ లేక క్షేమంబౌనని — క్షేత్రములు తిరగ క్షామంబె కదా, క్షేమంబు కాదు....! |
| 113. | నేనెన్ని సార్లు ఎన్ని రీతుల సద్బోధనల్ చేసితి - శిలలకు మొక్కుతున్ కలలకు లొంగుతున్<br>కనిపించిన యతుల కాళ్ళ మొక్కుతున్ - నన్ కన అన్వేషింతువే అజ్ఞతన్....! |
| 114. | అనామకుండ గుణరూపములు లేనివాడ అంచు నాకై అన్వేషింతువే అనుక్షణమున్ రూపములేని నారూపమెట్లు<br>నీ మనసున అద్దున్ దిద్దున్ పరిపూర్ణతన్ జ్ఞానమా పండగలేదు నిండెనా మనసు ఆ నిరంజనునిపై....! |
| 115. | రూపములేని వాడ - రూపెత్తితి నీ గోడున్ వినగన్<br>అడ్డొచ్చు అడ్డగాడిదల - కాళ్ళన్ మొక్క కన్పించునే ఆ భగవంతుడు...? |

| | |
|---|---|
| 116. | అర్థదారులన్ పోనేల - అడిగినన్ అడుగడుగున కాన్పింతు<br>అత్యంత ఆత్మీయుడనై - నన్ అన్వేషింప పరులన్ నమ్మ నే....కాన్పింతునే.. ? |
| 117. | కాన్పించెదన్ కాని నీ మనసు - పరిపూర్ణతన్ నిండిన అడుగడున నాదు అడుగులే<br>నర్తించు నర్తించిన  నా పదములు - నిలిపితి పర్తీ పురీశ్వరుండనై....! |
| 118. | అన్ని జీవులయందు నను గనుము - నాయందున్ లేవే సర్వజీవులన్ నా లీలా మానుష లీలలన్ కాంచగ<br>కదులుము దర్శించన్ కలియుగ వైకుంఠంబె గదా నా ద్వారక....! |
| 119. | కామధేనువునై నీ వాకిట ముందు నిలిచినన్ - కన్నుల కాంచగ లేక ఒట్టిపోయిన గిత్తల కాళ్ళట్టిన<br>నిచ్చునే కడుపు నిండా క్షీరధారలన్ - పాలించెద సాయిమాతనై శరణన్న విజ్ఞతన్....! |
| 120. | కాలంబన అర్థము తెలియక - కాలదన్నుదురు ఏ వేళలన్<br>కన్నుల ముందర కాంచెడి సత్యమున్ - కలలన్న భ్రాంతిని నువు కనుగొను నాటికి....! |
| 121. | కరిగిన కాలమున్ కని విభ్రాంతి నందన్..నిల్చు విచారించు క్షణమైనన్ మిగులు మిగులునే కన్నుల ముందరన్<br>నీ కర్మం కరగక నిలచిన - కరిగించుట కొచ్చితి మరొక జన్మంబున....! |
| 122. | చిత్రంబైన ఈ ప్రపంచంబునన్ - చిత్తము పోవు బహు విచిత్ర రీతులన్<br>నాటక రంగంబై నీకిచ్చిన పాత్రలన్ - అపాత్ర చేయక నటించి నను తెలియుటయే ధర్మము సుమ్మీ...! |
| 123. | ఏ రంగులు పూసుకొన్న..ఆ రంగున నటింతువు భవ భంగుల జీవిత పొంగులను కని పాత్రన్ మించి<br>పొంగుదువేని అపాత్ర దాన మిచ్చితి నంచు నన్నెంచకు సుమ్మీ...! |
| 124. | క్షణికమా జీవితముల్ - అక్షయమా నీ అధర్మ అవహేళన సందేహముల్<br>అడుగడుగున నిను ముంచ - అడుగు అడుగడుగన్ నీ వెంచ నీ జీవితపు పరిధి ఎంచు...! |
| 125. | కాలము నెంచి కనుము - మహా మహుల్ కట్టంబడిరి కాల ధర్మంబుకే...! |
| 126. | మింటిన్ వెలుగు ఆ రవి లోక లోకంబులన్ వేడి వాడి..కిరణంబులు పంచ కాలమునెంచి కాల కాలంబుల<br>క్షణమైనన్ జాగు చేయక కాంతుల్ పంచె జగతిన్ - కమలాకాంతున్ కను కాలపు విలువన్<br>జాగృతి చేసే జగములన్ ఏ క్షణము జాగు చేసెనే...! |
| 127. | అమావాస్య పౌర్ణిమల్ - మాసమునకు వచ్చు కాలం కట్టుబడియే<br>కడలి చెలియకట్ట - దాటదు కాలంబునకు కట్టుబడియే...! |
| 128. | కదిలించినన్ కంచికి చేరిన కథలెన్నో - కాలంబు నొంది కలిగెను కదా కాలపు విలువ<br>తెలియని ఓ అజ్ఞాన నిధి - నీవేనాడు కాంతువు పది జన్మలెత్తినన్...! |
| 129. | కాలము ముంచుకు రాగా - కనలేదని కమలాకాంతున్ కన్నుల నీరు నింపిన<br>కరుణామూర్తినైన నే కదలి - కడలి తరంగమై వచ్చిన జన్మలు మీకై సుమా...! |
| 130. | కాలజ్ఞానము అందగలేక - అజ్ఞానతన్ కాలచక్రము క్రింద నలుగుతు<br>పుట్టుచు చచ్చుచు చచ్చి పుట్టుచున్ - జన్మల జాగృతిలేక జాగున్ చేసితివి...! |

| | |
|---|---|
| 131. | జాగున్ నీవు చేసినన్ - జాగృతి నే చేయనంచున్ నా పాలంబడి ఏల ఏడ్చెదవు<br>నేనా సృష్టికర్తనే - నీకై ఈ లీలన్ చెప్ప ఎన్ని జన్మలెత్తెదన్..! |
| 132. | గృహమేధివైన నీ మేదకున్ - గురుతర బాధ్యతల్ నడిపించ క్షణమైన తీరిక లేక చత్తువే<br>జగములన్ జగజగములన్ - చైతన్యం చేయ చేతనా మూర్తిన్ నాకు క్షణమైనా తీరునే..? |
| 133. | అజ్ఞానివై నామొర ఆలించలేదు పాలించలేదని - ఏడ్చెదవేల ఆలించలేదని ఆక్షేపణ చేసినన్<br>జగజ్జగముల సంక్షేమంబు గాంచు లక్ష్మీపతిన్ - జగమున పుట్టిన ప్రతి జీవికిన్ నా క్షణముల్<br>హరియించి ఏ పగిదిన్ నీ పగిది అలోచించి చెప్ప నేర్తునే ? |
| 134. | లక్షల నీతుల్ నే చెప్పితి - అక్షర లక్షలుగల క్షణమైన ఈ క్షణంబుల్<br>అలక్ష్యం చేసితివేని - అల్లాడెదవు ఆలో లక్ష్మణా అనుచు...! |
| 135. | లక్షల విలువ చేసెడి - అక్షర లక్షల విజ్ఞానమునన్ నే చెప్పితి ఈ గీతను చెప్పెద<br>కొన్నినాళ్ళు కాలమునకు కట్టుబడియే..! |
| 136. | చెప్పెద కథల నెన్నైనన్ - కంచికి చేరెడివి, కంచన్ మింగెదవి కాలమున రాలెడివి - కథలు కథలు చెప్పుదున్....! |
| 137. | కాలంబులు కాలకాలంబులు కదలి పోవున్ - జన్మంబులు జన్మ జన్మంబులు వచ్చి పోవున్..వచ్చుచు.. పోవుచు<br>వచ్చిన కాలమే వచ్చి నొచ్చునేగాని అవునే నీకు జ్ఞానోదయంబు యుగయుగంబుల కాలమిచ్చినన్...? |
| 138. | కనుకన్ కాలంబునకు కట్టంబడి - నే చెప్పిన గీతారహస్యముల్ క్షణమైనన్ జాగున్ చేయక<br>ఆలకించినన్ నీ క్షణములు అమృతమై - ఈ జగతి నిల్చున్....! |
| 139. | మున్ముందున్ జగతిన్ జాగృతిన్ జేతు - చేయించు కరదీపికలై ఈ చైతన్యమూర్తి<br>చేతనల జగతి పాటించు, నీవు పాలించు - కాలము కరగక ముందే....! |
| 140. | కదులుము కదిలించుము - కరుగు కాలమున కడునాళ్ళుండంబోరు చిరంజీవులై చివరికి కీర్తి కాంతులు<br>వెదజల్లెడు కరదీపికలై కదలి రండు కాంతున్ నవద్వారక శిరిడీ నిలయమున....! |

ॐ ॐ ॐ